అతి మూత్రవ్యాధి ఏడు రోజులలో నిమ్మళించినది

ఎంత కఠినంగా దీర్ఘంగావున్న వ్యాధి యైనా, వీనస్ చూరంతో అతి మాత్ర వ్యాధిని పూర్తిగా కుదుర్చవచ్చును ఇ నూతన శాస్త్ర పరిశోధన ఈ వ్యాధి లక్షణాలు అతి దాహం, ఆకలి, మూత్రంలో పంచదార దురద మొదలైనవి వ్యాధిముదిరితే రావపుండు, కురుపులు, కంటిపార, యితర చిక్కులు సంభవించును వీనస్ చూరం వాడి వేనకు వేలమంది మృత్యు ముఖంనుండి బయటపడ్డారు మొదటివారికి అది చక్కెరను తొలగించి స్వేనిఖ్ గ్రావిటీ సమపరచును. రెండుమూడురోజుల్లో బాగా తేలికనిచ్చును పత్యంలేదు వివరాలకు వ్రాయండి ఖరీదు 50 బిళ్లల బుడ్డి రు 6-12-0 లు పోస్టేజిలేదు పెద్ద కమిస్టు లందరివద్దను స్టోరులలోను దొరకును లేదా మాకు వ్రాయండి

వీనస్ రీసర్చి లేబరేటరీ (A P)
పోస్టు బాక్సు 587, కలకత్తా

టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు హైవేస

అనంతపురము డివిజనల్ యింజనీరు గారినుండి వారి ఆఫీసుయందు 15-11-49- తేది సాయంకాలము 4 గంటలవరకు అనంతపురము కల్యాణదుర్గము రోడ్డు 19/8 మైలునందు పెన్నారు నదికి రాతితో ఆర్చి (కమాను) సేతువు కట్టుటకు గాను సీల్డు టెండర్లు తీసుకొనబడును

టెండరు వివరములు, నిర్ణీత్త ఫారములు డ్రాయింగులతో సహా, పెద్యూల్సు 10-2-6 కట్టి దరఖాస్తు పెట్టుకొనగా ఆఫీసు ఉండుదినములలో ఇవ్వబడును

టెండరుతో కట్టవలసిన డిపాజిట్టు మొత్తము రు 5,400/-

డివిజనల్ యింజనీరు హైవేస్,
అనంతపురము

యెత్తుకు పైయెత్తు!

వ్రాయ మందులను అమ్ముచుండ

వారి యెత్తుకు పైయెత్తు గుణమునకు పూచీయని బిల్లుపై వ్రాసి యిమ్మనడమే గుణం చేయకుంటే డబ్బు తిర్గి పుచ్చుకొనడమే

పిల్లల ఆరోగ్యానికి జె డబ్ల్యు డిపో వారి గ్రైప్ టానిక్ గుణానికి పూచీయిచ్చి వర్తకులమ్మేదరు మీ గ్రామంలో లేకుంటే వెంటనే అర్డరు ఇప్పించండి వర్తకులచే

వి యస్ నారాయణ సన్సువారికి
H O కాకినాడ

బ్రాంచీలు: విజయవాడ విజయనగరం విశాఖపట్నం అనకాపల్లి

ఉచితము-అద్భుత ప్రశ్న

మీ యిష్టము వచ్చిన ఐదు ప్రశ్నలు వ్రాసి జనకాలము గాని జాతకము గాని పవిత్రము గాని ప్రశ్నలు వ్రాయుకాలము గాని వ్రాయువు పోస్టు వగయిరా ఖర్చులకు 0 8 0 అణ స్టాంపులు పంపిన ఉచితముగా సమాధానము నివ్వబడును సుమారు వయస్సు పంపాలి

శ్రీ సీతారామజ్యోతిషాలయం,
తెనాలి (గుంటూరు జిల్లా)

బహిష్టు

సకారణముచే నిలిచిపోయిన రుతు స్రవర్తినితో చక్కపడును ఇది గర్భమైనట్లు రిజల్టు కనుపరుచు ఒక్క రోజులో బహిష్టు తిరిగి మొదలుపెట్టును ఖరీదు రు 5/- శక్తివంతమైనది రు 20/- నేరుగ వ్రాయండి విరసాయనమైన వంశాన విగ్రహమునకు "పర్వతి" శ్రేష్ఠమైనది శాశ్వతత్వము రు 3/ గర్భకము రు 6/- వి పి 14 అణాలు

ఒరు బీజము

పిచ్చకాయవాపు, పోరకాలు ఒరుబీజము పైన రియా కీళ్లవాపు "వి హెచ్" ఆయిలుతోను పసయంతోను ఒకవారంలో నిమ్మళించును వాపుతగ్గును ఖరీదు రు 5/- (రెండు) వి పి 14 అ

Kaviraj R N CHAKRAVORTY
Calcutta 25 (A P)
సాకినులు: అప్పా అండ్ కంపెనీ
286 నేతాజీ సుభాషు రోడు మద్రాసు

పాలసుగంధితైలం

పవామేహములు మేహపొడలు మచ్చలు కురుపులు చర్మవ్యాధులు తుప్పు మలబద్ధము కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అందించుటలో అద్భుతమైనది 2 డబ్బీలుచాలును 20తులముల డబ్బి రు 2 0 0 పోస్టేజి ప్రత్యేకం

పి శి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేవి నెల్లూరుజిల్లా
బ్రాంచి: 7 వీనుమొదలివీధి మదరాసు

కాశ్మీర్

అన్నిదగులకు అమోఘమైనది

గిరిజా & కో, రాజమండ్రి

కథానిక

ఫ్రాంకోస్

1882 మే 8 వ తేదీన నోటరుడేము అనేపడవపాత్రే (ఫ్రాన్సు) రేవునుంచి చైనాకు బయలుదేరింది అక్కడ సరకుదింపి మళ్ళీ కొత్తసరకుల తో బ్రేజీలుకు సాగిపోయింది ఈమూరపు ప్రయాణాలు ఇలావుండగా దారిలో మరమ్మతులమూలంగా, సముద్రములోని తుపానుగాలులమూలాన, వివిధమైన ప్రమాదసంఘటనలమూలంగానూ ఫ్రాన్సుకుతిరిగి వచ్చేటప్పటికి నాలుగేళ్ళు పట్టింది ఆమె రికాలో తయారయిన డబ్బాపళ్ళు వేసుకొని ఎలాగో చివరికి 1886 మే 8 కి మార్సైల్సురేవు చేరుకుంది

హార్బేనుంచి నావ బయలుదేరినప్పుడు కాప్టెను, అతనికింద ఉద్యోగి, 14 గురు సరంగులు ఉన్నారు ప్రయాణములో ఒకసరంగు చనిపోయాడు సముద్రపుసంఘటనల్లో నలుగురు చనిపోయారు బయలుదేరినవారిలో 9 మందే తిరిగివచ్చారు పోయినవారి స్థానే ఒకనీగ్రో, ఇద్దరు అమెరికన్లూ, సింగపూర్ సారాదుకాణంలో లభించిన ఒక స్వీడన్ దేశస్థుడు సరంగులుగా వచ్చారు

రేవువద్ద సుంకపు ఉద్యోగులతో పని అవగానే సరంగులలో ఎక్కువమంది కాప్టెన్ అనుమతితీసుకొని అర్రాత్రిబస్తీకి వెళ్ళారు

నాలుగు సెలలనుంచీ ఒడ్డుముఖంచూడకుండా సముద్రములోనే ప్రయాణం చేస్తున్న ఈ సరంగులు బస్తీఎరగని కొత్త వారలవలె సంతోషిస్తూ రేవుదగ్గరగావున్న బజారుల్లోనే తిరుగుతున్నారు అడదాన్నంటూచూసి వారు నాలుగు సెలలయింది సెలస్టిన్ డ్యూక్లోస్, అనే అతను ముందు నడుస్తున్నాడు. బలిష్టుడు, చురుకయిన వాడు పడవదిగి ఒడ్డెక్కినప్పుడల్లా ముందుగా అతనేదారితీసేవాడు ఎక్కడెక్కడికివెళ్ళాలో, ఎప్పుడెలా తప్పించుకొని బయటపడాలో అతనికి తెలుసు సరంగుల కొట్టాటలజోలికి అతనుపోయేవాడుకాదు కాని అవసరంవచ్చినప్పుడు తనను తా సమర్థించుకోగలిగేవాడు

కొంతసేపు సరంగులు వీధుల్లో అటు ఇటు తచ్చాడాడారు చివరకు సెలస్టిన్ ఒక ఇరుకైన పక్కసందులోకి దారి తీశాడు ఇళ్ళకిటుల్రపై పెద్దపెద్ద దీపాల వెలుతురుపడుతోంది మిగతావాళ్లు అతనిని అనుసరించారు ఆ దీపాలరంగు అద్దాలపై పెద్దపెద్ద అంకెలువున్నయి లోగిళ్ళ ముందు గడ్డికుర్చీలలో ఆడవాళ్లు కూర్చొన్నారు సరంగులు అగపడగానే వాళ్లు బయటకువచ్చేశారు బజారులోకి రండి మని పరుగెత్తుతూ తమతమ అంతఃపురాలలోకి రమ్మని సరంగులకు అడ్డుపడ్డారు మధ్య మధ్య ఒక తలుపు తెరచుకొని ఒంటిమీద సగంబట్ట లేకుండా, పొట్టి దుస్తులతో ఒకస్త్రీ నిలబడింది సరంగులింకా ఎక్కడో దూరంగా వుండగానే "ఏయ్ కుర్రాళ్లు! ఇటురండి" అని అరుస్తుంది లేదా తానే బయటకు పరుగెత్తి ఒక సరంగును చేజిక్కించుకొని బలవంతపెట్టి అతనిని తన గుహలోకి ఈడ్చుకొనిపోతుంది పాలీడు తనకంటే బలమయిన ఈగను పట్టుకున్నట్టు ఆమె అతనిని అంటిపెట్టేకుంటుంది అతను నీరసంగా ఎదిరిస్తాడు ఫలితం చూద్దామని మిగతా వారు ఆగుతారు కాని సెలస్టిన్ డ్యూక్లోసు కేకవేస్తాడు "ఇక్కడకాదు! అక్కడకు వెళ్లవద్దు! ఇంకా ముందుకు వెడదాము" ఇతని మాటలువిని ఆస్త్రీని బలాత్కారముగా విదిలించుకొని ఆ సరంగు ఎలాగో బయటపడతాడు ఆ కపిపుతకాలు దూషిస్తూ వుండగా సరంగులు ముందుకు వెళ్లిపోతారు ఈ గల్లంతు విని నీధిలోని ఇతర స్త్రీలంతా బయటకువచ్చి సరంగులమీద పడతారు పక్కసందుల్లో అటువంటి దీపాలే ఇంకా వెలుగుతున్నయి సరంగులు ఇంకా ఇంకా ముందుకు పోతున్నారు

మిగతావాటికంటే బాగాకనబడుతున్న ఒక ఇంటి దగ్గర డ్యూక్లోసు ఆగి, తోటి వాళ్లనో కలసి, లోపలకు వెళ్ళాడు గదిలో సరంగులంతా కూర్చొన్నారు ప్రతివాడూ ఒక స్త్రీని తోడుగా వరించుకొంటాడు ఆసాయంకాలమంతా ఆస్త్రీతోనే ఉంటాడు అక్కడ ఆచారంఅది సరంగులంతా తమతమ విటురాండ్రతో కలసితాగి, వారితో పైభాగములకు వెళ్లారు తమతమ ప్రత్యేక గదుల్లోకి వారెలాగో తొట్రుబడుతూ వెళ్లేటప్పుడు కాయ్యపెట్లు వారి మొద్దు బూట్లకింద కిర్రు కిర్రు మన్నయి మళ్లీ తాగుడుకు కిందికి వచ్చి పైకి తిరిగి వెళ్లిపోయారు

తాగుడు జోరుగావుంది ఆరుసెల్ల జీతం నాలుగు గంటల జలసాలో స్వాహా అయింది పదకొండు గంటలయ్యేటప్పటికి తప్పతాగారు ఏమి మాట్లాడుతోందీ తెలియకుండా, ఒకమాట కొకమాట సంబంధం లేకుండా కేకలు పెట్టుతున్నారు కళ్లు నెత్తురు కక్కుతున్నయి పాటలూ, కేకలూ, బల్లలపై ముంజేతులతో గుద్దుతూ నాన్నారు గొంతుకల్లోకి సారా నింపుతున్నారు స్నేహితులమధ్య డ్యూక్లోసు కూర్చొని వున్నాడు అతనికి పక్కన ఎఱ్ఱ చెక్కిళ్లుగల ఒక దృఢకాయురాలు కూర్చొన్నది ఇతరులు తాగినంత అతడూ తాగగలడు కాని ఇంకా పూర్తిగా తప్పతాగలేదు అతని మెదడులో సంబంధం ఉండీ ఉండకుండా ఆలోచనలు మినుకు మినుకుమంటున్నయి తన చెలితో ఏదో చెప్పాలని ఆలోచించ ప్రయత్నించాడు. కాని తలకుతట్టిన ఆలోచనా పరంపరలు మాయమవుతున్నయ్ వాటిని పట్టుకోలేకపోయాడు వ్యక్తమూ చేయలేకపోయాడు నవ్వుతూ అన్నాడు "అవును అలాగే అలాగే ఇక్కడ నువ్వు చాలాకాలంనుంచి వుంటున్నావా"?

"అరు సెలల్నించి' అని జవాబు వచ్చింది ఇందుకు తన అంగీకారాన్ని సూచించినట్లుగా తల ఊపాడు

"ఇక్కడ నీకు సుఖంగావుందా"?

ఆమె ఒకక్షణం ఆలోచించి ఇలా చెప్పింది

"దీనికి నేను అలవాటుపడ్డాను ఏదో విధంగా బతకాలి నాకరీఅంతా చాలదు కొరాణం అంతపాడుగాలేదు"

ఇందుకుకూడా ఆమెను అభినందిస్తున్నట్టు తలను వంకించి అడిగాడు

"ఈ ప్రాంతమేనా నీది"

ఆమె తలఊపింది

అతను మళ్ళీఅడిగాడు "నీవూరు బాగా దూరమా"

ఆమె అవునన్నట్టు తల కదల్చింది

"నీవు ఎక్కడనుంచి వచ్చావు" అని అడిగాడు సుర్తు తెచ్చుకోవాలనేందుకుగా కొంచెముసేపాగి ఆమె చెప్పింది

"నాది పెర్పినాన్"

"ఆ ఆ" అని అతడు ఆమెను ప్రశ్నించటం ఆపేశాడు.

"మరి నువ్వెవరు సరంగువా?" అని వంతుప్రకారము ఆమె అడిగింది

"అవును మేము సరంగులము"

"దూరప్రయాణాలు చేశావా"?

"ఆ! చాలాదూరం అన్నిరకాల దూరప్రదేశాలనూ చూచాను"

"ప్రపంచం చుట్టిపెట్టి వచ్చావా"?

"ఆ! ఒకసారికాదు, ఇంచుమించు రెండుసార్లు" ఏదో సుర్తు తెచ్చుకొంటున్నట్లుగా కొంతసేపాగి ఆమె ఇట్లా అడిగింది "నీవు చాలా పడవలను చూశావటంటా"

సహజానందం

"ఆవునుమరి"

"నోటర్ డేమ్ ఎప్పుడయినా చూశావా'?

ఆమె తన పడవపేరును చెప్పగానే చాలా ఆశ్చర్యపడ్డాడు గమత్తు చేయాలని తోచి ఇలా అన్నాడు "ఆ పడవను మేము చూచింది గడచిన వారమేగా"

పాలిపోతున్న ముఖంతో ఆమె అడిగింది "నిజమేనా"

"మమ్మాటికీ'

"నీవు అబద్ధం చెప్పటం లేదుకదా"

"దైవం తోడు' అని అతడు ఒట్టుపెట్టుకున్నాడు ఆమె అడిగింది "ఆ పడవలో సెలస్టిన్‌డ్యూక్లోస్ అనే అతనిని నీవు కలవలేదా'?

"సెలస్టిన్‌డ్యూక్లోస్ అని అతనా మళ్ళీఅన్నాడు

అతనికి ఆశ్చర్యమూ కంగారూ కలిగినయి ఈ స్త్రీకి తన పేరెలా తెలుసు? అతను అడిగాడు "నీవుఅతనిని ఎరుగుదువా ఏమి?'

ఆమెకూడా కంగారు పడ్డది

"కాదు నేనెరగను కాని అతని ఎరిగిన ఒకామె ఇక్కడ వున్నది"

"ఎవరామె? ఈ యింట్లోనా? ఇక్కడా?"

"కాదు ఇక్కడకు దగ్గరే"

"ఎక్కడో నాకు చెప్పు'

"ఎంతోదూరం కాదు"

"ఎవరామె"

"నామాదిరే ఒక స్త్రీ"

"అతనితో ఆమెకేమి పని"

"నాకెలా తెలుస్తుంది బహుశః ఇద్దరూ ఒక ప్రాంతము వారేమో'

ఒకరికళ్ళల్లోకి ఒకరు ఠేరిపారచూచుకొన్నారు అతడన్నాడు "నాకు ఆమెను చూడాలని వుంది"

ఆమె అడిగింది "ఆమెతో నీ పేమయినా చెప్పాలా"

"ఆమెకు నేను చెప్పదా మనకంటున్నాను" అని అతనాగాడు

"ఏమి చెప్పాలని"

"డ్యూక్లోసుని చూచానని"

"డ్యూక్లోసుని నీవు చూచావా? జీవించి ఉన్నాడా, కులాసా"?

"అతను బాగానే వున్నాడు కాని అతని సంగతి నీ కుందుకు?"

మౌనంగా వుండి ఆమె పెల్లగా అంది "నోటర్‌డేమ్ ఏ రేవుకు వెళ్ళుతోంది'

"ఏరేవేమిటి మాదైన్సే"

"నిజమేనా'

"ఆ! ఆ! నిజము'

"అయితే నువు డ్యూక్లోసును ఎరుగుదువా?'

"ఎరగను నని నీకిదివరకే చెప్పా'

ఆమె కొన్నేపాలోచించి "అవునవును బాగానే వుంది? అంది అని'

"అతనితో నీకేమిపని"

"నీ వతనిని కలిస్తే అతనితో చెప్పుగదా అయినా వద్దువద్దులే" అంటూ చెప్పటం ఆపింది ఆమెకేసి చూడటంతోటే అతనికి ఆందోళన మరింత హెచ్చింది అతను అడిగాడు

"అతనిని నువ్వే ఎరుగుదువా?"

"నే నెరగను"

"అయితే అతని సంగతి నీ కెందుకు?"

ఆమె సమాధానం చెప్పలేదు కాని పడి పడిగా లోపలకువెళ్ళి నిమ్మరసపు పానీయము ఒకగ్లాసులో తెచ్చి సెలెస్టెన్‌కు అందిచ్చి ఇది తాగు అని ఆమె మళ్లీ అతని మోకాళ్ళపై కూర్చుంది గ్లాసు తీసుకుంటూ "ఇదెందుకూ"అనిఅన్నాడు

"నీ మనస్సును కుదుటపరచటానికి ఇక తాగు మరి చెప్తాను" అని అన్నది త్రాగి, పెదవులను చేతితో తుడుచుకొని "మరిప్పుడు చెప్పు' అని అడిగాడు

"కాని నువ్వు నన్నుచూచినట్టు అతనికి తెలియనివ్వకూడదుసుమా, నీ కీసంగతి ఎవరు చెప్పింది అతనికి చెప్పకూడదు"

"మంచిది అలాగే చెప్పను"

"ఒట్టూ"

"ఒట్టే" అన్నాడు

"అయితే మంచిది అతనితల్లి తండ్రీ వారితో పాటు సోదరదూ చనిపోయినారని అతనితో చెప్పు జ్వరాలు వచ్చినయి ఒకసెలలోనే అందరూపోయారు" అని అన్నది డ్యూక్లోసు గుండె దడదడ కొట్టుకుంది కొన్ని నిముషాలు మౌనంగా కూర్చొని ఏమి మాట్లాడాలో తెలియక నెమ్మదిగా ఇలా పలికాడు "అలా జరిగిందని నీకు నమ్మకమేనా?"

"సంపూర్తిగా"

"నీ కెవరు చెప్పారు"

అతను బుజాలపయి తన చేతులాన్చి అతనికళ్ళలోకి సూటిగా చూసి అన్నది "నీవు వెల్లడి చెయ్యనని ప్రమాణం చెయ్యి"

అతడు 'దైవంతోడు'అన్నాడు

"నేను అతని సోదరిని" అని అన్నది

"ఫ్రాంకోస్!" అని అతను కూలిగాడు ఆమె అతనికేసి ప్రశ్నార్థంగా చూసి పెదిమెలను మెలమెల్లగా మెదిల్చింది

"అయితే నీవు సెలెస్టిన్‌వా?"

వారు చలించకుండా కూర్చున్నారు ఒకరికళ్లల్లోకి ఒకరు చూచుకుంటూ నిశ్చేష్టులయారు వారిచుట్టూ ఇతర సరంగులు తాగి కేకలు వేస్తున్నారు గ్లాసులచప్పుడు చేతులచప్పట్లూ, స్త్రీలనూల్గులూ, ఆటపాటలూ

ఆమెకుకూడా వినపడనంత మెల్లగా అతను అన్నాడు "ఇది ఎలా సంభవించింది"

హఠాత్తుగ ఆమె కళ్ళు నీళ్ళతో నిండినయి మళ్ళీ చెప్పవారంభించింది "వాళ్లు చనిపోయారు ముగ్గురూ ఒకసెలలోనే ఇక నేనేమిచేసేది? ఒంటరిదాన్నయ్యాను మందులవాడు, డాక్టరు మూడుదఫాలాలు అప్పులు తీర్చటానికి ప్రతిదీ అమ్మవలసివచ్చింది నావంటి పైబట్టలు మటుకు మిగిలినయి-చివరకు, ఒకచోట నాకరికిపుదిరాన యజమాని కుంటివాడు నాకు సరిగ్గా పదహేనేళ్లు నేను అతనితో చెడుదోవపోయాను నైతు పిల్లలం ఎంత మూర్ఖులమో నీకు తెలుసు దస్తావేజులు రాసే ఒకాయన కుటుంబంలో పనికి చేరాన అతనితోనూ అలాగే జరిగింది కొంతకాలం నేను అతనికి ప్రేయసిని విడిగా వుంటూవుంటే దాన్ని కాని అలా ఎంతోకాలము సాగలేదు అతను నన్ను వదిలేశాడు మూడురోజులవరకూ నాకు లిండీ తిప్పలూలేవు నాకు ఎవ్వరూ నాకరీ ఇవ్వరు అందువలన మిగతా వారవలెనే నేనూ ఇక్కడకు వచ్చాను"

మాట్లాడుతుండగా కన్నీళ్లు ఆమె చెక్కిళ్లపై జలజల ప్రవహించినై

"మన మేం చేశాము?" అని అతను అన్నాడు

"నువ్వుకూడా చనిపోయావనే నేను అనుకొన్నాను" అని ఆమె కన్నీటిమధ్య మెల్లగా అన్నది

అతనుకూడా నెమ్మదిగా జవాబు ఇచ్చాడు "నీవు నన్ను గుర్తుపట్టకపోవటం ఎలా జరిగింది"

"నాకు తెలియదు అది నా పొరబాటుకాదు"అని ఆమె మరింత దుఃఖిస్తూ చెప్పింది

అతను మళ్ళీ చెప్పాడు "నేను నిన్నెలా గుర్తుపట్టగలను? నేను ఇంట్లోంచి వెళ్ళేప్పటికి నువ్వు ఎంతో తేడాగా ఉంటవి కాని నువ్వునన్ను గుర్తుపట్టవలసింది నిరాశలో ఆమెచేతులను పైకెత్తింది "ఆ ఈ మనుష్యులను ఎంతో మందిని చూస్తూ ఉంటాను వాళ్లంతా నాకు ఒకేమాదిరిగా కనుపిస్తారు'

అతనినుండి ఎంతో బాధతో బిగుసుకుపోయింది దెబ్బతిన్న పిల్లవానిలా అతను బిగ్గరగా ఏడవాలను కున్నాడు లేచి ఆమె తలను చేతులతో పట్టుకొని ముఖంలోకి ప్రశ్నార్థంగా చూసాడు తానింటినుంచి వెడుతూ తలిదండ్రులతో, సోదరునితోపాటు విడిచిపెట్టిన ఆ చిన్న, సరదా, లేవయస్సు పిల్లను మెల్లమెల్లగా ఆమెలో గుర్తుపట్టాడు తల్లితండ్రులు, సోదరుని కనులమూయటం ఆమె విధి అయింది

అతను ఆశ్చర్యంతో అన్నాడు "అవును నువ్వు ఫ్రాంకోస్ కి సోదరివి"

అతని కంఠంలోంచి వెక్కివెక్కి ఏడ్పులు వెలువడుతున్నయి ఆమె తలమీంచి చేతులుతీసి, గ్లాసులన్నీ తలకిందులయి, ముక్కలు ముక్కలయి, పాడి అయేట్టు బల్లను గుద్దుతూ భీకరస్వరంతో మూల్గాడు

అతని మిత్రులు ఆశ్చర్యంతో అతనికేసి బిరిగారు ఒకడన్నాడు "చూడండి! ఎలా తూలుతున్నాడో" ఇంకోడన్నాడు "కేకలు వేయకు" అని

కాటుకకళ్లుకల ఒక యువతి వడుమును ఒకచేతిలో పట్టుకొని, రెండవ చేతితో సెలెస్టిన్ డ్యూక్లోసును చొక్కాతో పైకిలాగుతూ మాడవవాడు ఇలాఅన్నాడు "ఏయ్! డ్యూక్లోస్! ఏమిటి అరుస్తున్నావ్? పైకి పోదాం పద"

డ్యూక్లోసు కాంతపడి ఊపిరి బిగపట్టుకుంటూ మిత్రులకేసి చూచాడు కొట్లాటకు దిగినట్టుగానే అదే విచిత్ర నిశ్చిత నైఖరితో, యువతిని కౌగలించుకొనుచున్న సరంగువద్దకు తొట్రుపడుతూ వెళ్లి వారిద్దరూ విడిపోయేట్టుగా చేస్తూ కొట్టాడు "ఫ్లా పో! ఆమె నీచెల్లెలని నీకు కనబడటంలేదూ? వాళ్ళలో ప్రతిఒకతీ ఎవరో ఒకరికి సోదరి! చూడు! ఈమె నాసోదరి ఫ్రాంకోస్ ఆవాహ్" అని అతను మళ్ళీ వెక్కివెక్కి ఏడుస్తున్నాడు ఆ ఏడ్పు ఇంచుమించు నవ్వులా ధ్వనించింది

తూలుతూ సోలుతూ అతను చేతులు పైకెత్తి గభాలున నేలమీద పడ్డాడు చేతులూ కాళ్లూ నేలపై కొట్టుకుంటూ మరణమాసన్నమయినట్లు ఉక్కిరిబిక్కిరి అవుతూ దొర్లుతున్నాడు

అతని మిత్రులలో ఒకడన్నాడు "ఇతనిని పడుకోపెట్టాలి"

అంతటితో వారు సెలెస్టిన్‌ను నేలమీంచి పైకెత్తి, మెట్లమీదనుంచి ఈడ్చుకుపోయి, ఫ్రాంకోసు గదిలో, ఆమె పక్కలో పడుకోబెట్టారు

[ఆధారం టాల్‌స్టాయ్ కథ]

నర్సు హార్వేస్ మిక్శ్చర్ వల్ల బిడ్డలకు నిద్రపట్టి అలసిన తల్లులకు సేదదీరును

వాడి పరీక్షింపబడిన యీ చికిత్స 70 ఏండ్ల పైగా నుండి బ్రిటిష్ బిడ్డతల్లులచే నుపయోగింపబడుచున్నది నర్సు హార్వేస్ మిక్శ్చర్ బిడ్డలలోని అమ్లమును సమపరచును కడుపు ప్రేగుల జబ్బులను తొలగించును ఈ విధంగా వారికి హాయిగా నిద్రపట్టించి ఆరోగ్యమును పెంపొందించును నర్సుహార్వేస్ నిరపాయమైనది పుట్టినప్పటినుండి బిడ్డలకు వాడవచ్చును

బిడ్డల ఉత్తమమైన మిత్రమగు—నర్సుహార్వేస్ మిక్శ్చర్‌కొరకు మీ మందుల దుకాణములో అడగండి

సోల్ ప్రొప్రయిటర్లు ఓ స్ట్రూట్ & ఆంధ్ కంపెనీ లిమిటెడ్ ఇంగ్లండ్ దొరకుచోటు

మెస్సర్సు దాదా అండ్ కంపెనీ,
86 నైనియప్ప నాయక్ వీధి పి టి మదరాసు

మెస్సర్సు మాలిక్ అండ్ హాక్, విక్టోరియారోడు, కరాచి

మెస్సర్సు కెంప్ అండ్ కంపెనీ బొంబాయి, కలకత్తా, ఢిల్లీ

ఎడతెగనిదగ్గు, శైత్యము, ఇన్‌ఫ్లుయెంజాలకు మీకు పెప్సు కావాలి

పెప్సు రుచికరమైన బిళ్లలు శీఘ్రముగా ను, పనిచేయును అది మీ నిశ్వాసతో గూడ ఔషధీ పారములనుబాధకలిగిన ప్రదేశములకుగొంపోవును మీరు పెప్సు సేవించినంతనే, దానిఅమ్యూల్య విష నివారకమగు అబిరులు, మీ దగ్గునూ, మంటపెట్టు పొరలను శమనపరచి, క్రిములను నాశనమొనర్చును ఊపిరి ధారాళముగ ఆడును గుండెకు, కంఠమునకు వెంటనే సెమ్మది చేకూర్చును

పెప్సు సారం శ్వాసకోశం చేరువిధం విధూపి చేచిత్రం

PEPS

పెప్సు క్రిమిసంహారకమగు గొంతు, గుండెబిళ్లలు గొంతు, రొమ్ము, శ్వాసకోశవ్యాధులకు అమోఘ చికిత్స

ఏజంట్లు మెస్సర్సు దాదా అండ్ కో పి టి మద్రాసు



మద్రాసు ఏజంట్లు - కార్ అండ్ కో, 2 తంబుచెట్టివీధి, మద్రాసు 1
మద్రాసు స్టాకిస్టులు ఎం ఏ పి దలాల్ 100 నైనియప్పనాయక్ వీధి పి టి మద్రాసు

ఆతని ఆహారము డాల్డాతో వండబడుతుంది

—ప్రతిరోజు ఆతను వాడే శక్తిని తిరిగితెచ్చేటందుకు!



గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు బరోడా బొంబాయి రాష్ట్రము (బొంబాయి నగరము మరియు దాని ఉపనగరములు విడిచి), మధ్య రాష్ట్రములు మరియు బీరార్ కాచిన్ కచ్ హైదరాబాద్, మద్రాసు మైసూర్ సౌరాష్ట్ర తిరువాంకూర్‌లలో క్రిందఇచ్చిన విధముగా ధరలను నియమించియున్నారు

5 పౌనులు రు 5-13-3
10 పౌనులు రు 11-2-6

పై ధరలకు అమలులోనున్న పౌనిక సుంకములను జేర్చవలెను

ఇంతకంటె ఎక్కువ ఇవ్వకండి



సరియైన ఆహారములో మీకు కావలసిన క్రొవ్వు పదార్థమును జమచేయును

HVM. 101B-193 TL